# భారతి-బొగడపూలు

"పందిట్లో పెండ్లి వుతున్నాదీ...
కనువిందవుతున్నాదీ...
నటనమే ఆడెదనో......
నటనమే ఆడెదనో..."

అనే లీల పాట శ్రావ్యంగా వినిపిస్తోంది.

పెళ్ళిపందిట్లో మంచి సందడిగా వుంది. పచ్చటి తోరణాలు, రంగురంగుల కాగితపు బుట్టలూ, వాటికి వేళ్ళాడగట్టిన కాగితపు చమ్కీ దండలూ ట్యూబ్‌లైట్ల కాంతిలో వింతగా మెరుస్తున్నాయి. అతిథులందరికీ పెళ్లిపీటల ముందుగా కుర్చీలు వేశారు. ఆడవాళ్ళంతా ఒకప్రక్క కూర్చున్నారు. మొగవాళ్ళంతా ఒకప్రక్క కూర్చున్నారు. ఒకప్రక్క నాదస్వరం, ఇంకో ప్రక్క బాజా బజంత్రీల సందడి జోరుగా వుంది. ఈ గొడవలో పురోహితుల మంత్రాలు ఎవరికీ వినపడ్డంలేదు, అందరిచేతికీ తలా కాసిని అక్షతలూ యిచ్చారు. నాదస్వరం, బాజా భజంత్రీల గొడవా ఒక్కసారిగా ఆగాయి పురోహితుని కేకతో...

ఉన్నట్టుండి ఒక్కసారిగా మళ్ళీ మోగాయి మంగళవాద్యాలు. సూత్రధారణ జరుగుతోంది. అంతా అక్షతలు నూతనదంపతులమీద విసురుతున్నారు తలో విధంగా దీవిస్తూ. వెనకవైపునుండి విసురుతున్న వాళ్ల అక్షతలు ముందున్నవాళ్ల మీద పడి ఆగిపోతున్నాయి. నేను వెనకవైపునే వున్నా, స్త్రీలు కూర్చున్న స్థలానికి కొంచెం యివతల ప్రక్కగా కూర్చున్నాను. నామీద కూడా అక్షతలు పడ్డాయి. వెనకాల వున్నా కూడా నామీద పడేసరికి కొంచెం ఆశ్చర్యం వేసింది. అయినా ఎవరో వేళాకోళానికి వేశారులే అని వూరుకున్నాను. ఇంకోసారి పడ్డాయి. ఈసారి ఎవరో కొద్దిగా నవ్విన చప్పుడూ దానికి తాళం వేస్తున్నట్టు గాజుల గలగల వినిపించి, ప్రక్కకు తిరిగి చూశాను. ఆమె నావంక చూసి నవ్వుతోంది. ముందు నేను గుర్తుపట్టలేదు. రమ్మన్నట్టు మెల్లగా చెయ్యి వూపింది ఆమె.

ఎవరా అని ఆలోచించాను. చటుక్కున జ్ఞాపకానికొచ్చింది. భారతికదూ! అవును భారతే! గబగబా లేచి ఆమె కూర్చున్న దగ్గరకు వెళ్లాను. ఆమె లేచి నిలబడి ఇంట్లోకి దారితీసింది. నేను ఆమెను అనుసరించాను. లోపల వాకిడి గుమ్మం దాటి దొడ్లో చెట్టు [illegible] దగ్గరకు చేరుకున్నాం.

"కూర్చో!" అంది తను కూర్చుంటూ. నేను ఆమెకు ఎదురుగుండా కూర్చున్నా.

"ఎంత మారిపోయావు బుచ్చీ!" అంది భారతి. ఎంత తియ్యగా పిలిచింది. 'బుచ్చి'. అవును. నా పేరు భూషణం అయినా యింట్లోనూ, మిత్రులూ అంతా నన్ను 'బుచ్చి' అని పిలుస్తుండేవాళ్ళు. భారతికి నన్ను అలా పిలవటమంటేనూ, నేను భారతిచేత అలా పిలిపించుకోవటమంటేనూ, యిద్దరికీ సరదాగా, ఆనందంగా వుండేది.

"ఏం! నువ్వు మాత్రం మారిపోలేదూ?" అన్నాను.

"నేను మారటానికి ఏముంది కానీ, నిన్ను చూస్తుంటే నవ్వొస్తోందబ్బా", అంది.

"ఏం"

"ఆ బుగ్గ మీసాలూ, చేతిలో పొన్నుకర్రా, పంచెకట్టూ, నెరసిన జుట్టూ..."

"ఆ! ఆ! అంతటితో ఆపు. నీ జుట్టు మాత్రం నెరవలేదా? ఇదో ఈ పాపిట్లో చూడు. ఎలా నెరిసిందో!" అంటూ ఆమెకు యిం

"జలజ"

కొంచెం దగ్గరకు జరిగి, పాపిట దగ్గర వేలు పెట్టి చూపించాను. మెల్లగా నా చేతిని పక్కకు తీసేస్తూ నా కళ్ళల్లోకి అదోలా చూసింది.

"పాతరోజులు జ్ఞాపకానికి వస్తున్నాయి. అవునా!" అన్నాను ఆమె భావాన్ని చదివినట్టుగా. మొహం అదోలా పెట్టింది.

'ఇంతకీ నేను దురదృష్టవంతురాల్ని' అంది గొణుక్కున్నట్టు.

"నేను మాత్రం దురదృష్టవంతుణ్ని కాదూ! ఇలా అవుతుందని నేను ఎప్పుడైనా వూహించానా. " ఇంకా ఏదో అనబోతూ భారతి మొహం వంక చూసి ఆగిపోయాను. దెబ్బతిన్న ఘాములా చూసింది.

"నీ తెలివి తక్కువ నమ్మకాలే మనల్నిద్దర్నీ యిలా వేరుచేశాయి." అంది ఆఖరకి, నిరాశగా ఆకాశంలోకి చూస్తూ. నేను ఆమె మొహం వంకే చూస్తూ కూర్చున్నాను. పాతకాలం నాటి డైరీ పుటలు వెనక్కి తిరిగి ఆగిపోయాయి. నలభై ఏళ్ళ క్రితం నాటి మాట—

*　　*　　*

కాలేజీ మెట్లు దిగుతుంటే, గబగబా మెట్లెక్కుతున్న భారతి కనబడింది 'ఊష్' అని ఈల వేసి పిలిచాను. వెనక్కి తిరిగి చూసి క్లాసుకు టైమైందంటూ పరుగెత్తుకు పోయింది. వాళ్ళ క్లాసు అయ్యేదాకా బయట కాంటీన్‌లో మకాం వేశాను. అంతసేపు కూర్చోవాలంటే విసుగేసుకొస్తుంది. అయినా ఓపికపట్టి కూర్చున్నాను.

"ఏరా! యిక్కడ కూర్చున్నావ్," అన్నాడు అప్పుడే కాఫీ ముగించి బయటకు వెడుతున్న వానారావు.

'అవును రా, నీకు లాస్టు అవరు క్లాసు లేదుగా. ఇంటికి పోక యిక్కడెందుకూ,' అన్నాడు ఏడుకొండలు నా కళ్ళల్లో ఏదో వెతికిపట్టుకోవాలని ప్రయత్నిస్తూ.

"వాళ్ళ రాణీగారి కోసమై వుంటుంది," అన్న వానారావు వైపు చురుగ్గా చూశాను.

"ఓ! అయాం సారీ! మీరు తొందరలో పెళ్ళి చేసుకోబోతున్నట్టున్నారు;" అన్నాడు వానారావు నాకు క్షమాపణ చెప్పి బయటకు నడుస్తూ. ఏడుకొండలు అతన్ని అనుసరించాడు.

'అవును చేసుకోబోతున్నాం!' అని మనస్సులో అనుకున్నా. ఇంకా బుర్రలో ఏవో ఆలోచనలు అల్లిబిల్లిగా తిరుగాడుతున్నాయి. కాలేజీలో చేరిన కొత్తలో జరిగిన సంగతులు జ్ఞాపకానికొస్తున్నాయి. అవును ఆ రోజుల్లో కాలేజీలో భారతితో మాట్లాడ్డానికి ఎంతభయంగా వుండేది. ఆమె ఏమైనా అంటుందని భయంకాదు. చూసిన వాళ్ళు ఏడిపిస్తారే! ఎంతమంది ఎన్ని విధాలుగా మాట్లాడుకున్నారు కాలేజీలో. ఆఖరికి గోడమీద కూడా రకరకాలుగా పేర్లు పెట్టి వ్రాసేవారు.

ఇంతట్లోకి భారతి క్లాసునుంచి బయటకొచ్చింది ఇద్దరం కలిసి యింటికి బయలుదేరాం

సగందారిలో రోడ్డు రెండుగా చీలుతుంది. ఒకదారినపోతే యింటికి నేరుగా పోవచ్చు. ఇంకోదారినపోతే పార్కుకు పోవచ్చు. పార్కునుంచి యింటికి అడ్డదారివుంది. ఇది కొంచెందూరం దారి.

ఇద్దరం రోడ్డు మొగలోకొచ్చాం భారతి మెల్లగా యింటిదారి పట్టింది.

"హాల్డాన్! యిటు! యిటు!" అన్నాను పార్కువైపు చూపిస్తూ.

"ఉహూ! ఈవేళ రాను," అంది.

"ఏం!"

"ఇంటిదగ్గర పనుంది."

"ఏంపని?"

"పెద్ద కుర్రానికి పళ్ళుతోమాలి" అంది ఫకాలున నవ్వుతూ 'ఫేడేల్' మని చెంప దెబ్బకొట్టినట్టయి బిక్కమొహం వేసుకు నుంచున్నాను.

"అహో! అబ్బాయిగారి మొహం చూడండి ఎలావుందో ఆముదం త్రాగిన వాడి మొహంలా!" అంది యింకా విరగబడి నవ్వుతూ.

ఇద్దరం పార్కుకు చేరుకుని మూలగా బొగడచెట్టు క్రింద కూర్చున్నాం బొగడ పువ్వుల వాసన గుప్పున కొట్టింది ఒరువుగా గాలివలి పీల్చుకుంటూ తలక్రింద పుస్తకాలు పెట్టుకు పడుకున్నా వెల్లకిలా.

"ఊ! ఎందుకు రమ్మన్నావ్?" అంది.

"ఊరికినే రోజూ కార్యక్రమం కూర్చటం యిష్టంలేక"

"అహో! అయితే యిక పోదాంపద," అంది లేవబోతూ.

"అప్పుడే! కాస్సేపు కూర్చోపోదాం," అన్నాను

"ఊ పోదాంపద!" అంది అయిదు నిముషాలు పోయాక.

"ఎక్కడ నసదొరికిందిరా బాబూ," అనుకుంటూ లేచి కూర్చున్నాను. భారతికూడా లేచి నిల్చుంది. చెయ్యి అందించాను. నన్ను చెయ్యిపట్టుకులాగి నుల్చోబెట్టింది రెండు బొగడపువ్వులు ఆమెతలలో తురిమాను.

రోజూ యిద్దరం కాస్సేపు పార్కులో కూర్చోవటం, అక్కణ్నుంచి బయలుదేరే ముందు, నేను భారతి తల్లో బొగడపువ్వులు తురమటం దినసరి కార్యక్రమం అయిపోయింది ఈ కార్యక్రమంలో ఏమాత్రం లోపం జరిగినా ఆరోజు గడిచినట్టే వుండేది. ఏదో పోగొట్టుకున్న వాడిలా బాధపడతాను. భారతికి బొగడపువ్వులంటే ప్రాణం. వాటిని చూడకుండా ఒకరోజైనా వుండలేదు. అందుకనే వాళ్ళ దొడ్లో బొగడపూలచెట్లు పెంచుతుంది అయినా నేను ఆమె తల్లో బొగడపూలు తురిమినప్పుడు ఆమె పొందే ఆనందం వర్ణనాతీతం

"ఇంటికి పోదామా!" అంది నేను తురిమిన బొగడపూలు సర్దుకుంటూ.

"ఊ!" అని తలూపాను. ఇద్దరం యింటి ముఖం పట్టాం

* * *

"ఏమిటి మీ నాన్నగారు కేక లేస్తున్నట్టున్నారు," అంది భారతి, నేను చదువుకుంటున్న రూములోకొచ్చి మా యిలూ, వాళ్ళ యిల్లూ ప్రక్కప్రక్కనే. మా నాన్నగారు కేకలు వేయటం అక్కడిదాకా వినపడినట్టుంది

"ఏం లేదు! వూరికినే," అన్నా అయన యింకా మా అమ్మతో గట్టిగా మాట్లాడు

"ఏం లేకుండా వూరికినే ఎందుకు కేకలేస్తారు. నీ మీదేనా?" అంది గుచ్చి గుచ్చి నా కళ్ళల్లోకి చూస్తూ.

"ఊ. ఏముంది, మామూలే. పెళ్ళిగొడవ. మా మావయ్య ఈ రోజు ప్రొద్దున్న వూరు నుంచి వచ్చాడులే. వాళ్ళమ్మాయిని నా కిచ్చి పెళ్ళి చెయ్యాలని—" మధ్యలోనే ఆగిపోయాను, భారతిముఖంలో మారుతున్న భావాలను కనిపెట్టి. ఆమె కళ్ళలో ఎర్రజీర కనపడుతోంది బుగ్గలు ఎరుపెక్కి మొగం జేగురురంగులోకి మారుతోంది.

"మరి నువ్వేమన్నావ్?" అంది అదోలా, కొంచెం దూరంగా జరిగి కూర్చుంటూ.

"ఇష్టంలేదు. చేసుకోనని చెప్పాను అందుకే ఈ గొడవంతానూ."

"ఏం?" అంది.

"ఇష్టం లేక. భారతీ! నన్ను పరీక్షించాలని కదూ ఈ ప్రశ్నలన్నీ అడుగుతున్నావ్?.. చెప్పవూ?" ఆమె రెండు చేతులూ పట్టుకుని ఆమె కళ్ళలోకి చూశాను ఆమె కళ్ళల్లో ఏ భావమూ కనపట్టంలేదు చాలా దీనంగా మాత్రం చూసింది.

ఆఖరికి అంది; "మేం బీదవాళ్ళంగా! మీ అంతస్థుకు తగనివాళ్ళం," అని.

"అయితేం?" అన్నాను, డబ్బుకీ మన ప్రేమకీ ఏమిటి సంబంధం అన్నట్టు.

"మీ యింట్లో వాళ్ళు మన పెళ్ళికి వప్పుకోరు" అంది తన చేతుల్ని వెనక్కు లాక్కుంటూ.

"నా యిష్టం! వాళ్ళ యిష్టాయిష్టాలతో నీకు పనిలేదు," అన్నాను. భారతి ఏదో చెప్పబోయింది ఇంతలో ఎవరో గదివైపు వస్తున్న చప్పుడై వూరుకుంది. మా నాన్నగారు గదిలోకి వచ్చి నావంకా, భారతి వంకా కోపంగానూ, అసహ్యంగానూ చూస్తూ విసురుగా మళ్ళీ బయటకు వెళ్ళిపోయారు ఆ వెనకనే భారతి కూడా లేచి వాళ్ళ యింటికి వెళ్ళిపోయింది.

* * *

రోజులు గడుస్తున్నాయి. నేనూ, భారతీ యధాప్రకారం కాలేజీకి పోతున్నాం. అక్కణ్నుంచి పార్కుకి అంతామామూలే, ఆరోజు జరిగిన గొడవ అంతా మర్చిపోయాం.

ఒరోజు ప్రొద్దున్న మాయింటికి ఒక జ్యోతిష్కుడు వచ్చాడు నాకు జోస్యాల్లో వాటిల్లోనూ కొంచెం నమ్మకముంది. కొంచెమేమిటి, బాగా నేవుందని చెప్పాలి లోపలకు రమ్మని చెయ్యి చూపించాను కాస్సేపు దీర్ఘంగా నాచేతివంకా, మొహంవంకా చూశాడు ఏదో ఆలోచిస్తున్న వాడిలా కాస్సేపు పోజు పెట్టాడు.


"నీకు ద్వితీయ వివాహయోగం వుంది నాయనా!"

"ఆ! ఆ" అన్నా నోరు తెరుచుకుని.

"అవును నాయనా! నీకు ...




రెండు బొగడ పువ్వులు ఆమెతల్లలో




**PAKCO** 'ప్సాకో' స్లో-స్పీడ్, కోల్డు స్టార్టింగ్ క్రూడ్ ఆయిల్ ఇంజనులు

—: ప్రత్యేక లక్షణములు :—

* పనిచేయ ప్రారంభించుట తేలిక
* తక్కువ ఇంధన ఖర్చు
* క్రమమైన నడక
* దిట్టమైన నిర్మాణం
* ఎక్కువ మన్నిక
* అద్భుతంగా పనిచేయును
* బాష్ - ఫ్యూయల్, ఇంజక్షన్ పరికరములు



మద్రాసు ఆంధ్ర, కర్ణాటక, కేరళ రాష్ట్రములకు ఏజెంట్లు

Grams: "LAMP" **K. S. SHIVJI & CO.,** (Estd 1903)


# ★ భారతి... ★

వివాహమయిన మూడు సంవత్సరాల్లో నే గతిస్తుంది. నాది బ్రహ్మవాక్కు. దీనికి తిరుగులేదు" అన్నాడు, యింకా నాచేతిని దగ్గరకు తీసుకుని దానిపై రేఖలు పరిశీలిస్తూ. స్పృహతప్పిపడి పోతానేమో అనుకున్నా. ఆషాక్ నుంచి తేరుకునేసరికి అయిదు నిముషాలయినా పట్టివుంటుంది. ఆ జ్యోతిష్కుడు యింట్లో వాళ్లకేదో చెయ్యమాని చెప్తున్నట్టున్నాడు. ఆ క్షణంనుంచి నా గుండె వేగంగా కొట్టుకోవటం మొదలెట్టింది. జోతిష్కుడు చెప్పిన వాక్యాలే తిరిగి తిరిగి జ్ఞాపకం వస్తున్నాయి. మొదటిభార్య చనిపోవటం రెండవ పెళ్ళి జరగటం యిదంతా వూహించలేకపోతున్నాను భారతి-నాభారతి గతేంకాను! నేను భారతిని పెళ్లి చేసుకుంటే మూడు సంవత్సరాల్లో చచ్చిపోతుంది. అబ్బా! ఊహించలేను. నా భారతి నా కళ్ళెదురుగా చనిపోవటం వూహించలేను. "నీ భారతి చచ్చిపోతుంది. నీకు రెండో పెళ్ళి తప్పదు." అని ఎవరో చెవులో అరుస్తున్నట్టు బాధపడి రెండు చెవులూ గట్టిగా మూసుకున్నా. ఆ జోస్యుని పీక నులుముదామన్నంత కోపం వచ్చింది. కానీఅప్పటికేఅతడువెళ్ళిపోయినట్టున్నాడు. ఇల్లంతా నిశ్శబ్దంగావుంది. ఆ నిశ్శబ్ద వాతావరణాన్ని భరించలేక కాలేజీకి యింకా టైముున్నా సరే బయలుదేరి వచ్చేశాను.

క్లాసులో పాఠాలు ఏం జరుగుతున్నాయో తెలియటంలేదు. కళ్లముందు భారతి మెదులుతోంది. అలా సాయంత్రం వరకూ గడిపాను. కాలేజీ అవగానే భారతి నా దగ్గరకు వచ్చింది. ఆమెను చూచి ఏమీ లేక చిరునవ్వు నవ్వాను. ఆవేళంతా భారతిని తప్పించుకు నే తిరుగుతున్నా, ఏం అనుకుందో! ఏం అనుమానించిందో.

ఇద్దరం కలిసి యింటికి బయలుదేరాం. రోడ్డు మొనలో కొచ్చాక పరాగ్గా యింటి ముఖం పట్టాను.

"హాలో.. డ్రా—న్ యిటు, యిటు," అంది భారతి వెనకనుంచి విరగబడి నవ్వుతూ. నేను వెనక్కు తిరిగి భారతివంక చూశాను. నవ్వేసింది భారతి నా మొహంలోకి చూస్తూ, ఇద్దరం పార్కుకు చేరుకుని బాగడచెట్టు క్రింద కూర్చున్నాం.

"అలా వున్నావేం' బుచ్చి!" అంది భారతి నా చేతిని తన చేతిలోకి తీసుకుంటూ. ఏం మాట్లాడాలో, ఎలా మాట్లాడాలో తెలియక భారతి వళ్ళో తలపెట్టుకుని పడుకుని రెండు చేతులతో మొహం కప్పేసుకున్నా, ప్రొద్దున్న జరిగిన విషయం, ఉదయంనుంచీ నేను పడుతున్న బాధా భారతికి చెప్పటానికి

# ఆంధ్రసచిత్రవారపత్రిక

కథా రచయితలకు మహదవకాశం

# దీపావళి కథల పోటీ

ఆంధ్ర సచిత్ర వారపత్రిక 4-11-59 తేదీకి దీపావళి ప్రత్యేక సంచికగా వెలువడుతుంది. ఈ సంచికకు ముఖ్యాకర్షణగా కథలపోటీ నిర్వహిస్తున్నాము.

## మొదటి బహుమతి రూ. 75/-

## రెండవ బహుమతి రూ. 50/-

పోటీ నిబంధనలు:

1. పోటీకి ప్రవేశ రుసుము లేదు. ఎవరైనా పాల్గొనవచ్చును
2. కథలు వారపత్రికలో 5 పేజీలకు మించరాదు.
3. రచనలు స్వతంత్రమైనవై ఉండాలి. ఏవిషయం మీదనైనా కథ వ్రాయవచ్చును.
4. 8-10-59 తరవాతవచ్చేకథలను పోటీకి స్వీకరించము.
5. నిరాకరించిన కథలు త్రిప్పి పంపగోరువారు తగిన స్టాంపులు కథతోపాటే పంపాలి
6. కథలు కాగితానికి ఒకవైపునే వ్రాసి పంపాలి.
7. పోటీలో నెగ్గని కథ లేవైనా ప్రచురణార్హమని తోస్తే మామూలు సంచికలలో ప్రచురిస్తూ ఉంటాము.

**అక్టోబరు 3లోగా కథలు మాకు చేరాలి.**


"ఏం జరిగిందో చెప్పవూ" అంది నా చేతుల్ని ముఖంమీదనుంచి తీసేస్తూ ఆమె గొంతులో ఏదో లాలిత్యం ఉట్టిపడుతోంది. అంత బాధగానూ వేదనలోనూ కూడా ఆమె కంఠ మాధుర్యాన్ని గ్రహించగలిగాను. చెప్పలేక చెప్పలేక చెప్పాను, ప్రొద్దున్న జరిగిన విశేషం, అప్పట్నుంచీ నేను పడుతున్న బాధనూ.

కిలకిలా నవ్వింది భారతి. ఆ నవ్వుకు వులిక్కిపడి లేచి కూర్చున్నా, ఇంకా నవ్వుతూనే వుంది పొట్ట చేత్తో పట్టుకుని. ఆమె నవ్వు చూస్తే నాకూ నవ్వాగింది కాదు. నేనూ నవ్వేశాను.

"అయితే నీకు జ్యోతిష్యంలో నమ్మకముందన్నమాట," అంది యింకా నవ్వుతూనే.

"చాలా వుంది," అన్నా.

"ఏమో బాబూ! నాకు యిలాంటి విషయాలంటే అసలు నమ్మకం లేదు," అంది.

"నాకుమాత్రముంది. ఒకసారి యీ జ్యోతిష్యుడే నేను స్కూలు ఫైనలు ఫస్టియర్ తప్పుతానని చెప్పాడు. సరిగ్గా అలాగే అయింది," అన్నాను

"నీ ముఖారవిందమును తిలకించిన ఎటువంటి వాడైననూ శెలవిచ్చునదదియే!" అంది గ్రాంధికంలో నవ్వుతూ.

"అదికాదులే భారతీ! నాకేమో భయంగా వుంది."

చురుగ్గా చూసింది నావంక భారతి తల వంచుకొని అందిలే. "నన్ను పెళ్ళాడ్డం యిష్టం లేదన్నమాట," అని.

'షాక్' తిన్నాను. అసలు అలాంటి గురుద్దేశమే లేదు నాకు. ఎటొచ్చీ భారతిగురించే భయం కానీ, యిష్టం లేకపోవటమా! ఎంత మాటంది భారతి?

"ఎంతమాటన్నావు భారతీ! నా సంగతి నీకు తెలీదూ. నాకున్న నమ్మకాన్ని గురించి చెప్పాను కానీ మరేం కాదు. నువ్వలా భావిస్తే చచ్చిపోతాను తెలుసా." అన్నాను.

భోరున ఏడవాలనిపించింది. కళ్ళనీళ్ళు తుడుచుకుని భారతివంక చూశాను. ఆమె కూడా నిశ్శబ్దంగా ఏడుస్తోంది. చేతిరుమాలుతో ఆమె మొహం తుడిచాను.

"మరయితే ఏంచేద్దాం?" అంది. నిరాశ ఆమె ప్రతిఅక్షరంలోనూ ధ్వనించింది. నేను కాస్సేపు మాటాడలేదు ఆమె మొహంలోకే చూస్తు కూర్చున్నా ఆమెలోని సంక్షోభం మొహంలో ప్రతిఫలిస్తోంది.

నాకో ఆలోచన తట్టింది. అది మధ్యాహ్నంనుంచీ నా బుర్రలో మెదులుతూనేవుంది. కానీ భారతికి చెప్పటానికి భయం 'ఇప్పుడు చెప్పాలి. తప్పదు.' అనుకున్నా.

(45-వ పేజీ చూడండి)

# ★ భారతి... ★

[27-వ పేజీ తరువాయి]

'నాదో ఆలోచన,' అన్నాను భయపడుతూనే.

ఏమిటన్నట్టు నాకళ్లల్లోకి చూసింది ఆశగా.

"చెప్పనా?"

'ఊ' అన్నట్టు తలూపింది.

"నేను మా మేనమామ కూతురు సరోజను పెళ్ళిచేసుకుంటాను. నాకు ఎలాగా రెండో పెళ్ళి రాతవుంది. కాబట్టి ఆమె జీవితం ఎలానూ మూడేళ్ళల్లో ముగుస్తుంది. అప్పుడు మనిద్దరం పెళ్ళి చేసుకుందాం," అని గబగబా అన్నాను. బట్టీపట్టిన పాఠం వప్పచెప్తున్న కుర్రాడిలా చెప్పేశాను.

భారతి చటుక్కున దూరంగా తొలగి కాళ్ళు ముడుచుకు కూర్చుంది. నన్నేదో అంటరాని పురుగుని చూసినట్టు చూసింది. ఆమెవాలకంచూసి భయపడి పోయాను.


ఏదో గొణుక్కుంటున్నట్టు మాట్లాడుతోంది భారతి. వాకేం స్పష్టంగా వినపడ్డం లేదు 'నాతోటి ఆడదానికి అన్యాయం జరిగితే చూస్తూ ఎలా వూరుకుంటాను? అందులో నాకోసం?" ఇంకా ఏమేమో అనుకుంటోంది.

కనుచీకటి పడింది. వీధిలోనూ, పార్కులోనూ దీపాలు వెలిగాయి. ఇద్దరం యిళ్లకు బయలుదేరటానికి లేచాం. బొగడచెట్టునీడ నల్లగా నామీదా భారతిమీదా పడుతోంది. చీకట్లోకూడా తెల్లగా విచ్చుకొని కనబడుతున్న బొగడ పువ్వుల్ని తుంపి భారతి తలలో తురిమాను. వెనుతిరిగి నాకంటే ముందు నడుస్తూన్న భారతి తలలోంచి రాలిపడ్డ బొగడ పువ్వుల మీద కాలువేశాను. నా గుండెల్లో యేదో అదిరినట్లయ్యింది. ఇదంతా గమనించకుండానే ముందుకు సాగుతోంది భారతి. గబగబా కాలికింద పువ్వుల్ని తీసి కళ్ళకద్దుకుని జేబులో వేసుకున్నాను వేగంగా నడిచి భారతిని కలుసుకున్నాను.

ప్రహరీగోడ మలుపు తిరిగాం. గోడనీడ ఇద్దరిమీదా క్రూరంగా పడుతోంది. ఈనీడే ఇలా జీవితాంతం వరకూ వెన్నాడితే?

"ఈ పెళ్ళిసంగతి మాఅమ్మతో చెబుతా" అన్నాను సరేనని తలూపిందో, వద్దని తలూపిందో నాకు ఆ చీకట్లో స్పష్టంగా కనబడలేదు. అయినా 'నా భారతికోసం ఈ పెళ్ళి చేసుకోవాలి నేను' అని నిశ్చయించుకున్నాను ఇళ్ళకు వెళ్లాం.

భోజనాలదగ్గర మా అమ్మతో సరోజను పెళ్ళిచేసుకుంటానని చెప్పాను. ఆవిడ ఆనందంతో ఉక్కిరిబిక్కిరి అయిపోయింది.




చిత్రం : టి. ప్రభుదాసు-కడప.

మాఅమ్మ మానాన్నకు చెప్పింది "నాకు తెలీదూ కుర్ర వెధవ ఆ మధ్య యేదో వద్దన్నాడు కానీ ." సంతోషంలో ఆయనేదో అనేస్తున్నాడు.

* * *

సరోజకూ నాకూ వైభవంగా పెళ్ళి జరిగింది. పెళ్ళిపందిట్లో ఒక మూలగా కళ్ళనీళ్ళు తుడుచుకుంటున్న భారతి కనబడింది. తోటి ఆడది తన స్వార్థానికి బలి కాబోతోందనో లేక మూడేళ్ళే అయినా తనకా అదృష్టం పట్టకుండా పోతోందనో బాధపడుతున్నట్టుంది....

మొటమొదట సరోజతో మాట్లాడ్డానికే భయపడేవాణ్ని. నా ప్రేమకోసం, స్వార్థం కోసం దేవతముందు వేటపోతులా బలి కాబోతూన్న 'వ్యక్తి' అని జ్ఞాపకం వచ్చినప్పుడల్లా శరీరం నిలువెల్లా వణికిపోతోంది. అలాంటి పరిస్థితిలో ఆమెతో కాపురం చెయ్యటం అసంభవమైన విషయం అని అనుకునేవాణ్ని కానీ సరోజకు ఈ విషయాలేం తెలుసు? ఎలా తెలుస్తాయి? అందుకని నన్ను తనవైపు త్రిప్పుకోటానికి నానా ప్రయత్నాలూ చేసేది. ఆ ప్రయత్నాల్లో ఎన్నో రకాలు. ఆడది ఎన్ని ప్రయత్నాలు చెయ్యగలుగుతుందో అన్నీ చేసేది.

ఆఖరికి సరోజకు లొంగిపోయాను. అలా లొంగిపోవటంవల్ల ఒక రకమైన ఆత్మ సంతృప్తి కలగటం నాకే ఆశ్చర్యమేసింది. 'ఏమిటి యిలా లొంగిపోయాను' అని ఆలోచించుకోవటానికే భయమేసేది. భారతికి ద్రోహం చేస్తున్నానేమోనని బాధపడేవాణ్ణి, 'ఈ పెళ్లి చేసుకోవటంతోనే ఆమెకు ద్రోహం చేశావు,' అని ఘోషిస్తోంది అంతరాత్మ నాకు తెలీకుండానే సరోజకు దగ్గరవుతున్నాను అయినా జ్యోతిష్కుడు పెట్టిన గడయకోసం ఎదురు చూస్తునే వున్నాను

రెండున్నర సంవత్సరాలు నిరభ్యంతరంగా గడిచాయి.

ఆదివారం భోజనంచేసి ఆయాసంగా

# ★ భారతి... ★

కూర్చున్నాను. సరోజ తమలపాకుల పళ్లెం చ్చి ప్రక్కన కూర్చుంది. ఆమెలో ఏదో ఒక కొత్తశోభ పుట్టిపడుతోంది. శరీరం నునుపుదేరినట్టుగా అనిపిస్తోంది రంగు కూడా వచ్చింది.

తమలపాకుల చిలకలు చుట్టి నోటికందిస్తూ ఏవో కబుర్లు చెబుతోంది సరోజ. మొదట్లో ఈ కబుర్లంటే అసహ్యించుకునే నేను, ఇప్పుడు ఆ కబుర్లనే ఆసక్తిగా వినటం ఆశ్చర్యంగానే వుంది. ఈమార్పు ఎందుకొచ్చింది? ఎలా వచ్చింది? అది అర్థంకాని సమస్యగానే వుండిపోయింది అసలదే అర్థమయితే ఆమార్పు రాకుండా కాపాడుకోగలిగేవాడినేమో.

భారతిని ప్రేమించికూడా పొందలేకపోయాను. కానీ సరోజను ప్రేమించకుండానే పొందగలుగుతున్నాను. ఎంతలో ఎంత తేడా? ఇదేనా 'విధి కృత'మంటే?

దొండపండులా ఎరుపెక్కిన పెదాలమీదకు చిరునవ్వు తెచ్చుకుంటూ నాకళ్ళలోకి సూటిగా చూస్తు ఏదో చెపటానికి ప్రయత్నిస్తోంది సరోజ. చేపపిల్లల్లా మిలమిలలాడుతున్న ఆమె కాటుక కళ్లు ఏదో సందేశాన్ని అందచేస్తున్నాయి. గాలికి రెపరెపలాడి నుదురుమీద పడ్డ ఆమె నల్లని వుంగరాల జుట్టును వెనక్కుతోసి ఆత్రుతగా ఆమెతలను రెండు చేతుల్లోకీ తీసుకుని ఎర్రని ఆమె పెదాలమీద గట్టిగా ముద్దు పెట్టుకున్నా. నా భుజంమీద చేతులానిస్తూ నా మీదకు వంగి, "నీళ్ళు పోసుకున్నా, మూడో నెలండి" అంది నా చెవులో. వెంటనే తన రెండు చేతులతోనూ కళ్లు గట్టిగా మూసుకుంది. ఎంత సిగ్గుపడిందో...

ఎంత సంతోషంగా అంది! నాగుండెల్లో రాయి పడింది ఇంక ఆరునెలల్లో పిల్లనో పిల్లాడినో కంటుంది. తను మూడేళ్ళు కాపురంచేసిన చిహ్నంగా ఒకబిడ్డని ఈలోకంలో వదలిపోతుందా! ఈ పాతికాలపు విషయాలు జీవితాంతం జ్ఞాపకంగా వుండిపోవటానికి ఆబిడ్డ ఒక చిహ్నంగా మిగులుతుందా పోతూపోతూ ఎలాంటిపని చేసిపోబోతోందో. ఈ ఆలోచనలతో నా మొహం వివర్ణమై వుండాలి అందుకే నన్ను చూసిన సరోజ "అలా వున్నారేమండి?" అంది.

"అబ్బే! ఏంలేదు. కొంచెం తలనొప్పిగా వున్నట్టుంది," అన్నాను, ఆమెనుంచి తప్పించుకోవాలని.

"అయ్యో! వుండండి. అమృతాంజనం తెస్తాన," అంటూ లోపలికి వెళ్ళబోయింది.

'చచ్చాంఫో!' అనుకొని, "అబ్బే ఫరవాలేదు. అదే తగ్గిపోతుంది," అన్నా మంచం మీద పడుకుంటూ.

ప్రక్కన కూర్చొని నుదురు చేత్తో రాస్తు పైటతో విసురుతోంది సరోజ.

ఎప్పుడు నిద్రపోయానో తెలీదు.

* * *

గుమ్మంముందున్న బల్లమీదకూర్చున్నా. ఇద్దరు ముగ్గురు నర్సులు అతికంగారుగా అటూ, యిటూ తిరుగుతున్నారు. వాళ్ళ మొహాలలో కనపడుతున్న నిరాశ, నిస్పృహ చూస్తూంటే నాకు అదోలా అనిపించి మనస్సు కకావికలమై పోతోంది. సరోజ నొప్పులతో బాధపడటం వినపడుతోంది. మూలుగు గట్టిగా వినిపిస్తోంది. ఎంత బాధపడుతుందో ఏమో!

గదిలోంచి బయటకొచ్చి కంగారుగా యింకో పక్కకు వెళ్ళబోతున్న నర్సుని పిలిచాను, పరిస్థితి అడుగుదామని. వినపడలేదో, లేక వినపడినా వినపడనట్టు నటించి వెళ్ళిపోయిందో అర్థంకాలేదు. దిగాలుగా ఆ బల్లమీద కూర్చున్నా, నుదురుమీద చెమట తుడుచుకుంటూ, లోపలనుంచి వచ్చిన డాక్టరు వెంటపడ్డాను. పది అడుగులు వేసి వెనక్కు తిరిగిచూశాడాయన 'ఏం' అన్నట్టు.

"ఎలా వుందిసార్," అన్నాను. గొంతు వణికింది. డాక్టరు ఏమీ మాట్లాడ్డం లేదు.

"మరేం ప్రమాదం లేదుకదూ!"

"ఏ విషయం యిప్పుడు చెప్పటం కష్టం. మొత్తానికి ప్రమాదమైన కాన్పు మరేం భయపడకండి. ఇప్పుడే అయిదు నిముషాల్లో వస్తా," అని ఆయన తన గదిలోకి వెళ్లాడు.

తిరిగి వచ్చి బల్లమీద కూర్చున్నాను. చటుక్కున జ్యోతిష్కుడు చెప్పిన మాటలు జ్ఞాపకం వచ్చాయి: 'నీకు రెండో పెళ్ళి తప్పదు. నాది బ్రహ్మవాక్కు. దీనికి తిరుగు లేదు,' చెవులు గింగుర్లెత్తేలా ఎవరో గురుస్తున్నట్టు బాధపడ్డాను. తిరిగి తిరిగి అవే మాటలు వినపడుతున్నాయి ... శరీరం నిలువెల్లా వణికిపోతోంది. ఈ మూడేళ్లు ఆమెతో వున్న మమతేమో నన్ను 'అలా' ఫీలయ్యేలా చేసింది. ఇదివరకల్లా రోజులు లెక్కపెడుతున్న నేను, ఇదే 'ఆఖరి' రోజేమోనని భయపడ్డాను.

'చావకూడదు! సరోజ చావకూడదు.— కానీ జోస్యం! జోస్యానికి తిరుగులేదా! సరోజ చావవలసిందేనా?'

"అమ్మా ... అమ్మోయ్." 'సరోజేనా. ఎప్పుడూ గట్టిగ కూడా మాట్లాడ్డం ఎరగని సరోజ ఎంతగట్టిగా ఏడుస్తోంది. ఈబాధంతా ఆడవాళ్ళకే పెట్టాలీ ఆ మాయదారి భగవంతుడు."

"అమ్మో.. అ.. మ్మో.. య్"

"కేర్ కేర్ కేర్"

* * *

కళ్లుతెరిచి చూసేసరికి మంచంమీద వున్నాను.

'ఎక్కడవున్నాను? ఏం జరిగింది? నా సరోజ ఏది?" అన్నాను.

"ఇక్కడే హాస్పిటల్ బెడ్ మీద వున్నారు ఏంలేదు. మీరు కూర్చున్న బల్లమీదనుంచి స్పృహతప్పి పడిపోయారు. అంతే. మీ భార్యకువచ్చిన భయమేంలేదు. మీకు మొగపిల్లాడు పుట్టాడు." మెల్లగా చిన్నపిల్లలకు విశదీకరిస్తున్నట్టు చెప్పుకుపోతోంది నర్సు. నా కళ్ళు ఆనందంతో మెరిశాయి

* * *

నాకు కొడుకుపుట్టిన ఆరునెల్లకే భారతి వివాహం అయిపోయింది. పెళ్ళికి పిలిచింది. కానీ వెళ్ళలేకపోయాను. సిగ్గూ, భయం నన్ను నిస్సహాయుడిగా చేశాయి.

మళ్ళీ యిన్నాళ్ళకు యిక్కడ పెళ్లి పందిట్లో కలుసుకున్నాం. దొడ్లో ఓ మూల నుంచి బొగడ పువ్వుల వాసన వస్తోంది. మెల్లగాలేచి ఆ దిక్కుగావెళ్ళి రెండు బొగడపువ్వులు కోశాను భారతికి దగ్గరగా వచ్చి ఆ పువ్వులు ఆమెచేతికి అందించాను. కళ్ల కద్దుకుని తల్లో తురుముకుంది నా కళ్ళలో రెండు అశ్రుబిందువులు నిలిచాయి.

★




నారసింహ లేహ్యము



బంగారుతో చేరినది మేహము, నిశ్శక్తి, నిస్సత్తువ వగైరా హరించి బలము రక్తవృద్ధికల్గించును 20 తు డబ్బీరు 1 8 0 పోస్టేజిరు 1-1-0

సి. వి. ఎ ఆండ్ కంపెనీ ఆయుర్వేద సమాజం, పెరిదేపి (PO) నెల్లూరుజిల్లా.